క్లుప్తంగా

జేసీఐ ఇందూర్‌కు పురస్కారాలు



నిజామాబాద్‌నాగారం: సేవా కార్యక్రమాలల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జేసీఐ ఇందూరుకు జోన్‌స్థాయిలో పురస్కారాలు దక్కాయి. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన జేసీఐ జోన్‌కాన్ సమావేశంలో జోన్ అధ్యక్షురాలు నిధి గుప్తా జేసీఐ ఇందూరు ప్రతినిధులకు జేసీ వీక్ అవార్డుతో పాటు ఇతర విభాగాల్లో పురస్కారాలు అందజేశారు. జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు జిల్కర్‌నయన్, జోన్ డైరెక్టర్లు జయంత్, శ్రీనివాస్, దీపకంత్, గోవింద్, విశ్వేశ్వర్, హేమ, పూర్వ అధ్యక్షులు జిల్కర్ దయానంద్, లావణ్య, నిపుణ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నిజామాబాద్‌సిటీ: దసరా సందర్భంగా ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఊరేగింపులో వివిధ విన్యాసాలు చేసి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆదివారం ఆర్యసమాజ్ ప్రతినిధులు బహుమతులు ప్రదానం చేశారు. కసాబ్‌గల్లి ఆర్యసమాజ్ భవనంలో ఆర్యసమాజ్ అధ్యక్షుడు కరిపె సూర్యప్రకాష్, కార్యదర్శి నారాయణ, ప్రధాన సలహాదారుడు సేర్ల దయానంద్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సమాజ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశ్ జవడేకర్‌కు సన్మానం



సుభాష్‌నగర్: హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఆదివారం పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ప్రకాశ్ జవడేకర్‌ను జిల్లా లీగల్ సెల్ న్యాయవాదులు సన్మానించారు. రాష్ట్ర కన్వీనర్ గోకుల్ రామారావు, న్యాయవాదులు పడిగెల వెంకటేశ్, జగన్మోహన్‌గౌడ్,రుయ్యాడి రాజేశ్వర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రం పరిధిలోని మహిపాల్ తండాలో ఆదివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏపీఎం సత్యానంద్ ప్రారంభించారు. గ్రామ సంఘ అధ్యక్షురాలు సునీత, వీవోఏ రాంచందర్, రైతులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన పద్మశాలీలు




సిరికొండ: డిచ్‌పల్లిలో ఆదివారం నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి మండలానికి చెందిన పద్మశాలీలు తరలివెళ్లారు. సంఘం అధ్యక్షుడు భోజన్న, ఉపాధ్యక్షుడు గంగాధర్, మారుతి, సతీష్, కిరణ్, నరేష్, గంగాధర్, నారాయణ, భరత్, శేఖర్, రాజు తదితరులు ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు.

సొంత మేనిఫెస్టోతో వస్తా

రెంజల్(బోధన్): బోధన్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా సొంత మేనిఫెస్టోను రూపొందించి అమలు చేస్తానని బీఆర్ఎస్ నాయకుడు అమర్‌నాథ్‌బాబు అన్నారు. నవంబర్ 4వ తేదీన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని పేర్కొన్నారు. మండంలోని పలు గ్రామాల్లో ఆదివారం నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్న ఆయన సాటాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అసెంబ్లీలో తన గళం వినిపిస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి తనను అసెంబ్లీకి పంపితే కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.

గుండారం బడిలో సమస్యల తిష్ట

- శిథిలావస్థలో పాఠశాల భవనం
- విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువు
- పట్టించుకోని అధికారులు



తరగతి గదిలో పైకప్పు దుస్థితి



గుండారం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

నిజామాబాద్ రూరల్: చదువుల తల్లి నిలయాలు ఎంత ప్రశాంతంగా, పరిశుభ్రంగా ఉంటే విద్యార్థులు అంత మంచిగా చదువును గ్రహిస్తారని స్వామి వివేకానందుని మాట. కానీ వీటన్నింటికీ విరుద్ధంగా గుండారం ఉన్నత పాఠశాల కొనసాగుతోంది. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల నిర్మించి చాలా ఏళ్లు కావస్తుండడంతో తరగతి గది గోడలకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. వర్షాకాలంలో భయంభయంతో విద్యార్థులు విద్యను నేర్చుకుంటున్నారు. భవనం పైకప్పు పెచ్చులు ఎప్పుడు ఊడిపోయి విద్యార్థులపై పడతాయోనని భయం భయంతో విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టినా, విద్యార్థులకు సరిపడా గదులను పూర్తిస్థాయిలో నిర్మించలేకపోతున్నారు. గుండారం ఉన్నత పాఠశాలలో 320 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయినా విద్యార్థులకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

మధ్యాహ్న భోజనానికి తిప్పలు..

పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గత రెండు మూడు నెలలుగా నిలిచిపోవడంతో విద్యార్థులు ఇంటి నుంచే లంచ్ బాక్స్ తీసుకొని వచ్చి భోజనం చేశారు. 'మధ్యాహ్న భోజనం బంద్' అనే శీర్షికన సాక్షి దినపత్రికలో కథనం రావడంతో దసరా సెలవుల కంటే వారం రోజుల ముందు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తిరిగి ప్రారంభించారు. అదేవిధంగా ఉదయం అల్పాహారం కూడా విద్యార్థులకు అందిస్తున్నారు. ఇటీవల పాఠశాల ఉపాధ్యాయుడు నరేష్‌రావుకు ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు దక్కింది. అలాగే పదో తరగతి విద్యార్థినీ చైతన్యశ్రీ ప్రధాన మంత్రి నుంచి పరీక్ష పే చర్చ అంశంపై ప్రశంసాపత్రాన్ని కూడా అందుకున్నారు. పాఠశాల సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదించినట్లు హెచ్ఎం తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, నూతన భవనాన్ని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



గుండారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల పునరుద్ధరణ విషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. సాధ్యమైనంత త్వరలో తరగతి గదుల నిర్మాణాలకు సంబంధించి నిధులను సమకూర్చుతాం. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం.

–దుర్గాప్రసాద్, డీఈవో, నిజామాబాద్

మేరు కులస్తులకు అండగా ఉంటా

- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మేరు కులస్తులను కేవలం రాజకీయంగా ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని, బీజేపీకి అవకాశమిస్తే అన్ని విధాలుగా అండగా ఉంటానని బీజేపీ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో ఆదివారం మేరుకుల సోదరులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ధన్‌పాల్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. నగరంలో ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలనలో నగరంలో అభివృద్ధి శూన్యమన్నారు. అర్బన్ ఎమ్మెల్యేకు కబ్జాల మీద ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై లేకపోవడం బాధాకరమన్నారు. ఒక్కసారి అవకాశమిస్తే భవిష్యత్‌లో మేరు సోదరులకు అండగా ఉంటానన్నారు. ఈసందర్భంగా మేరు సోదరులు ధన్‌పాల్ సూర్యనారాయణకు మద్దతు ప్రకటించి శాలువా, గజమాలతో సన్మానించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాల్కం గంగాకిషన్, నాయకులు దేవానంద్, మాదిశెట్టి లక్ష్మణ్, కార్పొరేటర్లు గోపిడి స్రవంతిరెడ్డి, ఎర్రం సుధీర్, ధీకొండ గంగాదాస్, రాయి మోహన్, దర్బాస్తు శ్రీనివాస్ పాల్గొన్నారు.



గజమాలతో ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న మేరు కులస్తులు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

సిరికొండ: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి తెలిపారు. మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందన్నారు. అవినీతికి కేరాఫ్‌గా మారిందని విమర్శించారు. దుమాల గంగారెడ్డి, తీనేటి జీవన్‌రెడ్డి, నాగదీప్‌రెడ్డి, లోకేష్, మల్లేష్, నాగేష్, భాస్కర్‌రెడ్డి, మల్లేష్, జాఫర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న భూపతిరెడ్డి

కబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా

- పద్మశాలీలను బీసీబంధు పథకంలో చేర్చేలా కృషి
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



డిచ్‌పల్లిలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: తన జీవితం తెల్లకాగితం లాంటిదని, ఇతర పార్టీల నాయకుల లాగా పదవిని అడ్డం పెట్టుకుని భూకబ్జాలకు పాల్పడలేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. అలాంటి పనులకు తాను పాల్పడినట్లు నిరూపిస్తే పదవికీ రాజీనామా చేయడానికి సిద్ధమని ఆయన సవాల్ చేశారు. మండలకేంద్రంలో ఆదివారం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై, మాట్లాడారు. రూరల్ నియోజకవర్గంలో రూ.2.5కోట్ల నిధులతో 56 పద్మశాలీ కుల సంఘాల భవనాలు నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలీ సంఘాలు ఎన్నికల్లో తనకు ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ మాట్లాడుతూ.. నిత్యం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌మోహన్, డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, పుల్లం హన్మండ్లు, గుజ్జేటి వెంకటనర్సయ్య, చింత శ్రీనివాస్‌రెడ్డి, తన్నూరి శ్రీనివాస్, చిలువేరి దాసు, శక్కరికొండ కృష్ణ, చింత మహేష్, లావణ్య, అంకం నరహరి, శ్రీపతి శేఖర్, సామల రాజేశ్, లోలం జగదీశ్వర్, రేగుంట విశ్వప్రకాశ్, చిలుక రాజేశ్వర్, రాధాకిషన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..

డిచ్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రారంభించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డిని కుర్చీలో కూర్చోబెట్టి శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌ను సన్మానించారు.

ధర్మారం(బి) వీడీసీ ఆత్మీయ సమ్మేళనం..

డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో సీఎం కేసీఆర్ జిల్లాకు వచ్చిన సందర్భంలో ధర్మారం(బి) గ్రామానికి ఆయనను తీసుకువచ్చి గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అనంతరం వీడీసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌ను సన్మానించారు. కమ్మసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలగర శ్రీనివాస్, సర్పంచ్ పత్తి మమత ఆనంద్, వీడీసీ అధ్యక్షుడు తలారి సాయన్న, రామకృష్ణ, సాయిప్రసాద్, రాజా, సోమనాథ్, సర్వరాజు, సురేష్, గొల్లపల్లి సర్పంచ్ లింగం యాదవ్, గీత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



సిరికొండ: మండలంలోని పందిమడుగు, దుప్యతండాకు చెందిన పలువురు నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సొసైటీ మాజీ డైరెక్టర్ రవి, జగన్, జెడ్పీటీసీ మాన్‌సింగ్, మాజీ సర్పంచ్ ఎంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇందూరు తిరుమలలో ఎమ్మెల్యే పూజలు..



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని బాజిరెడ్డి పేర్కొన్నారు.బాజిరెడ్డికి వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి, సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ రాములు, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ, కార్మికుల డిమాండ్లు మేనిఫెస్టోలో చేర్చాలి

సుభాష్‌నగర్: రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, కార్మికుల డిమాండ్లు చేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. నగరంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం యూనియన్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసే అధికార, ప్రతిపక్ష పార్టీలు ఉద్యోగ, కార్మికుల డిమాండ్లకు పరిష్కారాలు మేనిఫెస్టోలో చేర్చకపోవడం సమంజసం కాదన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీఆర్ఎస్, బీజేపీని ఓడించేందుకు కార్మిక వర్గం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాయకులు శంకర్, రమేష్‌బాబు, జంగం గంగాధర్, నన్నేసాబ్, చంద్రకళ, పద్మ, రాజేష్, సాగర్, లక్ష్మీ, ఫసియొద్దీన్, లాలు, సాయిలు, కొండ గంగాధర్, సుదర్శన్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన ఆకుల లలిత



సుభాష్‌నగర్: కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ఆదివారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రులు సుదర్శన్‌రెడ్డి, మహ్మద్ షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారిని సన్మానించారు. ఆమె వెంట రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,000	వెండి (కిలో)	76,800
22 క్యారెట్స్	58,090		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భగవంత్ కేసరి(తెలుగు)-1.30,4.30, 7.30, 10.30
స్క్రీన్-2	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-10.20 4.30 లియో(తెలుగు)-1.25,7.30,10.35
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.25 7.30,10.30 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	తేజస్(హిందీ)-12.45 లియో(తెలుగు)-3.25 10.15 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-6.50
స్క్రీన్-2	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-1.35 తేజస్(హిందీ)-4.40,7.20,10.00
స్క్రీన్-3	లింగోచ్చా(తెలుగు)-12.40 భగవంత్ కేసరి(తెలుగు)-3.40 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-7.05 దీమహి(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఒక్కడే-1(తెలుగు)-1.15 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.55 ఓట్(తెలుగు)-7.20 భగవంత్ కేసరి(తెలుగు)-10.20
దేవి	టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్	మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	లియో(తెలుగు)

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నిజామాబాద్‌నాగారం: నగరంలో నివసిస్తున్న బెంగాలీ స్వర్ణకారులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో వారికి అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా గులాభి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మేయర్ దండు నీతూకిరణ్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సుజిత్‌సింగ్‌ఠాకూర్, బాలాదాస్‌బెంగాలీ, బెంగాలీబబ్లూ, షరీఫ్‌బెంగాలీ, రాకేష్‌బెంగాలీ, పసంగి బెంగాలీ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లలో బీఆర్ఎస్ నేతల ప్రచారం



నగరంలోని అన్ని డివిజన్‌లల్లో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున ప్రచారం నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యేగా బిగాల గణేష్‌గుప్తాను మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

నరసింహ అపార్ట్‌మెంట్..



నిజామాబాద్ సిటీ: నగరంలోని మారుతినగర్ నరసింహ అపార్ట్‌మెంట్ నూతన కమిటీ(2023–25)ని ఆదివారం అపార్ట్‌మెంట్ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా అజయ్ కుమార్, కార్యదర్శిగా దేవేందర్‌గౌడ్, కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పరమేశ్వర్, అజ్మత్ ఖాన్, సంయుక్త కార్యదర్శులుగా గంగాధర్, సంతోష్ కుమార్, సలహాదారులుగా కే శ్రీధర్, వి శ్రీధర్‌లను ఎన్నుకున్నారు.

మాల సంఘం..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వర్నిరోడ్‌లో



గల మాల సంఘం నూతన కమిటీని ఆదివారం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దండు చంద్రశేఖర్, దిగంబర్, అధ్యక్షులుగా రాంచందర్‌గైక్వాడ్, నీరడి సాయిలు, ఉపాధ్యక్షులుగా రాములు, బీంరావు, బాబురావు, ప్రధాన కార్యదర్శిగా మారుతి, కోశాధికారిగా గైని సాయిలు, మహిళ కార్యదర్శిగా విజయలక్ష్మీ, సహాయ కార్యదర్శులుగా సంజీవయ్య, బీంరావు, సీమభాస్కర్, రావు, కార్యదర్శులుగా రాజు, ప్రవీణ్‌కుమార్, శ్రీహరి ప్రసాద్, చక్రధర్, సలహాదారులుగా బంగారుసాయిలు, మోహన్, సాయివర్ధన్, గంగాధర్ ఎన్నికయ్యారు.

యాదవ సంఘానికి అధ్యక్షులు లేరు



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులమని చెప్పుకొని సభలు, సమావేశాలు పెట్టడం సరికాదని, సంఘానికి ఎన్నికలు జరగలేదని, అధ్యక్షులు ఎవరు లేరని జిల్లా మహిళ యాదవ సంఘం అధ్యక్షురాలు మంజులయాదవ్ అన్నారు. నగరంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో ఉన్న యాదవ సోదరులు గమనించాలన్నారు. త్వరలోనే జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. నాయకులు మహేష్, అబ్బన్న, నరేష్, సంతోష్, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



పాటిగల్లిలో బోనాలతో మహిళలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని పాటిగల్లి వినాయక్‌నగర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధికసంఖ్యలో బోనాలను ఎత్తుకొని, ఊరేగింపుగా పోచమ్మగల్లి పెద్దమ్మ తల్లి ఆలయానికి వెళ్లారు. అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సంఘ ప్రతినిధులు కొత్త వేణు, పడాల భూపతి, ముత్యాల భాస్కర్, పంగెరా శ్రీధర్, మొట్టు సత్యప్రకాష్ పాల్గొన్నారు.